క్లుప్తంగా

నేడు శంకర్‌పల్లిలో పథ సంచలన్

శంకర్‌పల్లి: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం పట్టణంలో పథ సంచలన్ కార్యక్రమం నిర్వహిస్తున్న శంకర్‌పల్లి శాఖ వారు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డీఎంఆర్ గార్డెన్ నుంచి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ మళ్లీ డీఎంఆర్ గార్డెన్స్ వద్దనే ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల స్వయం సేవకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అర్చకులకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

నందిగామ: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో నిత్యపూజలు చేస్తున్న అర్చకులకు అదే గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ రేగొండ రవీందర్‌రెడ్డి శనివారం ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి చేతుల మీదుగా రూ.40 వేల నగదును అర్చకులకు అందజేశారు. దాత రవీందర్‌రెడ్డిని అర్చకులు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, దార లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ధోరణి అవలంబిస్తున్న కాంగ్రెస్

మొయినాబాద్‌రూరల్: 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక ధోరణి అవలంబిస్తోందని బీజేపీ బీసీ మోర్చా చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ఎలిగని వెంకటేశ్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని బాకారంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రోడ్డు పాలు చేస్తోందన్నారు. కుల గణన పేరుతో 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని చెప్పి మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ నేడు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా కోర్టుల చుట్టూ కాలయాపన చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తే గ్రామాలు అభివృద్ధి చెందేవన్నారు. ఏ గ్రామంలోనైనా ప్రజా పాలన ఉంటేనే ప్రజలకు అన్ని సౌకర్యాలు కలుగుతాయని అధికారుల పాలనలో పరిపాలన అందలేకపోతోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలే

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు మంజుల

మొయినాబాద్: రాష్ట్రంలో బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీ లేనని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజులరవియాదవ్ ఆరోపించారు. శనివారం మున్సిపాలిటీలోని హిమాయత్‌నగర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా హైకోర్టు, సుప్రీంకోర్టు కేసులంటూ బీసీలను మోసం చేస్తోందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమన్నారు. అన్ని రాష్ట్రాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు బీసీల ఓట్లు కావాలే తప్పా బీసీలపై ప్రేమలేదని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



విద్యార్థులకు నోటుపుస్తకాలు, దుప్పట్లు అందిస్తున్న దాత కొత్తకాపు నర్సింహారెడ్డి

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పేద విద్యార్థులకు దాతలు అందించే సహకారం మరువలేనిదని హెచ్‌ఎం నీరజ అన్నారు. మండలంలోని ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన రిటైర్డు ఉద్యోగి, దాత కొత్తకాపు నర్సింహారెడ్డి విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్టేషనరీ, టిఫిన్ బాక్స్‌లు, దుప్పట్లు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామంలోని దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించటం అభినందనీయమన్నారు. దాతలు అందించే సహకారం విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోలేరన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రమోద్, కృష్ణగౌడ్, స్వాతి, అరుణ, అనంతయ్య, వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: బంద్‌లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నేతలు



షాబాద్: బీసీసేన ఆధ్వర్యంలో..



షాబాద్: రోడ్డుపై బైఠాయించిన జేఏసీ నాయకులు



శంకర్‌పల్లి: మోకిలలో బంద్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు



షాబాద్: బీసీ బంద్‌లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



శంకర్‌పల్లి: పట్టణంలో దుకాణాలను మూసివేస్తున్న నాయకులు



చేవెళ్ల: పట్టణంలో ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు

బీసీ బంద్ విజయవంతం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కేవరకు పోరాటం ఆగదని పలువురు వక్తలు అన్నారు. బీసీ సంఘాల పిలుపుతో శనివారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో చేపట్టిన బంద్ విజయవంతమైంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీలతో పాటు ఎన్‌ఎస్‌యూఐ, ఏఐఎస్‌ఎఫ్, బీసీ సెల్, ఎస్‌ఎఫ్‌ఐ, తదితర సంఘాల నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలకు ముందుగానే సెలవు ప్రకటించారు. అనంతరం నేతలు గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీ నిర్వహిస్తూ వ్యాపార సంస్థలను, దుకాణాలు మూసి వేయించారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు.



మొయినాబాద్: ర్యాలీ చేపడుతున్న అఖిలపక్షం నాయకులు



నందిగామ: రంగాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సేన నాయకులు



షాద్‌నగర్: డిపోకే పరిమితమైన బస్సులు



కొందుర్గులో బంద్‌లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నేతలు



కొత్తూరు: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



షాద్‌నగర్: జాతీయ రహదారిపై బైఠాయించిన కాంగ్రెస్ నేతలు, నిలిచిపోయిన వాహనాలు

నేడు మేడిపల్లి నుంచి పాదయాత్ర

మొయినాబాద్‌రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయని, పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉన్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై నిరసనలో భాగంగా అన్ని ప్రజా సంఘాల నాయకులతో మేడిపల్లి నుంచి చిలుకూరి బాలాజీ వరకు పాదయాత్ర నిర్వహించి చిలుకూరు బాలాజీకి వినతిపత్రం అందిస్తామని చిన్నమంగళారం గ్రామ నాయకుడు బట్టు రాజమల్లేశ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల రోడ్లు గుంతలుపడి అవస్థలు పడుతున్నా అధికారులకు పట్టదా అని మండిపడ్డారు. గ్రామాల్లో విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలతో ప్రజలు సతమతమతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ పాదయాత్రను మేడిపల్లి గ్రామం నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభిస్తామన్నారు. మేడిపల్లి నుంచి వీరన్నపేట్, రెడ్డిపల్లి మీదుగా చందానగర్, అప్పోజిగూడ, చిలుకూరు హిమాయత్‌నగర్ మొదలుకొని బాలాజీ టెంపుల్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ పాదయాత్రలో అన్ని ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

టపాకాయలు విక్రయించేవారు నిబంధనలు పాటించాలి

సీఐ కాంతారెడ్డి

షాబాద్: దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు అమ్మే దుకాణాల యజమానులు భద్రతా ప్రమాణాలు పాటించాలని సీఐ కాంతారెడ్డి అన్నారు. శనివారం షాబాద్ పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు చేసిన దుకాణ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లేనట్లయితే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ దుకాణం ఎదుట ఇసుక బకెట్లు, వాటర్ డ్రమ్ము, ఫైర్ సేఫ్టీ సిలిండర్ పెట్టుకోవాలని తెలిపారు. దుకాణాలకు, దుకాణాలకు మధ్య దూరం పాటించాలని, అగ్ని ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ ఇంటివద్ద జాగ్రత్తలు పాటిస్తూ టపాకాయలు కాల్చుకోవాలని, పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలని సూచించారు. దీపావళిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలందరి సహకారంతోనే బంద్ ప్రశాంతం

ఏసీపీ లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న ఏసీపీ లక్ష్మీనారాయణ

షాద్‌నగర్‌రూరల్: బీసీ రిజర్వేషన్ కోసం చేపట్టిన బంద్ ప్రజలందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిందని ఏసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పట్టణ సీఐ విజయ్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ కోసం చేపట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమం నియోజకవర్గంలో ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతంగా సాగిందన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, మద్యం మత్తులో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అపరిచిత వ్యక్తులు ఎక్కడ కనిపించినా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను చిత్తు చేసుకోవద్దన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరి సహకారం మరువలేనిదన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం



మాట్లాడుతున్న తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని కనకమామిడి తాజా మాజీ సర్పంచ్ పట్లోళ్ల జనార్ధన్‌రెడ్డి అన్నారు. గతవారం రోజులుగా మండల పరిధిలోని కనకమామిడిలో నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మూఢనమ్మకాలు, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛమైన నీరు తాగడం, రైతులు అవగాహన వంటి అంశాలు ఎంతో ఆదర్శంగా ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన జాతీయ సేవా కార్యక్రమం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యకు పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు బల్వంత్‌రెడ్డి, జగదీశ్వర్‌చారి, దయాకర్, కళాశాల కరెస్పాండెంట్ సరోజా, వివేకానంద, ప్రిన్సిపాల్ మట్ట శేఖర్, ప్రోగ్రామ్ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు దీపావళి వేడుకలు

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్పరెడ్డి గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించుకున్నారు. విద్యార్థులు బాణాసంచా పేల్చుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వేడుకలకు సహకరించిన వ్యాపారవేత్త నోముల లక్ష్మణ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సునీత, గీతాంజలి, దీపిక, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



బాణాసంచా పెల్చుతూ సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

పశువులకు టీకాలు తప్పనిసరి

పశువైద్యాధికారి దేవిరెడ్డి



అమ్డాపూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి దేవిరెడ్డి

మొయినాబాద్‌రూరల్: మండలంలో ఇప్పటివరకు 300లకుపైగా పశువులకు గాలికుంటు టీకాలు వేశామని పశువైద్యాధికారి దేవిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామ సమీపంలోని డెయిరీ ఫామ్‌లలో పశువులకు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పశువులకు టీకాలు తప్పకుండా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర శ్రీనివాస్, ఓఎస్ రవి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన



గర్భిణులకు శ్రీమంతం నిర్వహిస్తున్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోజు ఆహారంలో చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు విధిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం శివకుమార్, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు లావణ్య, తులసి, ప్రగతి, శృతి, ఏఎన్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు రజిత, హేమలత, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రం

- స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీకి తగిన గుణపాఠం తప్పదు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేసి పంపితే దానిని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. శనివారం బీసీ రిజర్వేషన్ అమలుకు చేపట్టిన రాష్ట్ర బంద్‌లో ఎమ్మెల్యే పాల్గొని పట్టణంలోని బస్టాండ్‌లో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజాము నుంచి ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా అడ్డుకొని ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీఆర్‌ఎస్, బీజేపీలు దోబూచులాడుతున్నాయని విమర్శించారు. గవర్నర్ బీసీ బిల్లును ఆమోదించకుండా కాలాయాపన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌పై అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మాణం చేసి పంపిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని అన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రతిపక్ష బీఆర్‌ఎస్ బీసీ రిజర్వేషన్‌పై కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్‌పై వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటుగా ధర్నాలో పాల్గొన్న నాయకులను పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీసీసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



అంగన్‌వాడీ చిన్నారులతో యునైటెడ్ వే హైదరాబాద్, వీడీసీ బృందం సభ్యులు

డాక్టర్ శ్రీదేవి

నందిగామ: పిల్లలకు సకాలంలో సమతుల్య ఆహారం అందిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని యునైటెడ్ వే హైదరాబాద్ సంస్థ డాక్టర్ శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని మేకగూడలో మైక్రో సాఫ్ట్ కంపెనీ సహకారంతో యునైటెడ్ వే హైదరాబాద్, విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ(వీడీసీ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి మొదలు 6 ఏళ్ల వయస్సు గల పిల్లలకు పోషకాహారం ఏ విధంగా అందించాలి, అదేవిధంగా 3 నుంచి 6 ఏళ్ల పిల్లలు మానసిక ఎదుగుదలపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చిన్నారులకు తల్లిపాలు అమృతంతో సమానమన్నారు. మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని అందించినట్లయితే పిల్లల ఎదుగుదల, మానసిక స్థితి బాగుంటుందన్నారు. అనంతరం పిల్లల మానసిక ఎదుగుదల విషయమై పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ మహేశ్వరీ, సీనియర్ అసోసియేట్ లక్ష్మీనారాయణ, అసోసియేట్ రవితేజ, హేమంత్, శ్రీనివాస్, సద్దాం, పవన్, వీడీసీ చైర్మన్ రాజు ముదిరాజ్, అంగన్‌వాడీ టీచర్ సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.



నరెడ్లగూడలో పంట పొలాలపై కమ్ముకున్న పొగమంచు

❖ కమ్మేసిన పొగమంచు

షాబాద్ మండంలో శనివారం ఉదయం వేళ పొగమంచు దట్టంగా కమ్మేసింది. దీంతో ఉదయం ప్రయాణించే వాహనదారులు దారి సరిగా కనిపించక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 8 గంటల వరకు పొగమంచు ఉండడంతో లైట్లు వేసుకొని వెళ్లారు.

– షాబాద్



షాబాద్ రహదారిపై లైట్లు వేసుకొని వస్తున్న వాహనదారుడు